# ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, సదాశివనగర్ మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**96665 56646**



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నిజామాబాద్ కామారెడ్డి







### కొత్త వాహనదారులకు రహదారి

# భద్రతా పన్ను

## మార్చి 1 నుంచి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అమలు

**గాంధారి ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి )**
రాష్ట్రంలో కొత్తగా వాహనాలు కొనుగోలు చేసే వారికి రహదారి భద్రత పన్ను విధించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. మార్చి 1వ తేదీ నుంచి ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయని అధికార వర్గాలు తెలిపాయి.వివరాల ప్రకారం ద్విచక్ర వాహనాలపై ?2,000, కార్లు మరియు తేలికపాటి వాహనాలపై ?5,000, ఇకపై 4--7 సీట్ల ఇతర వాహనాలపై ?10,000 రహదారి భద్రత పన్ను వసూలు చేయనున్నారు. ఈ పన్ను వాహనం రిజిస్ట్రేషన్ సమయంలోనే చెల్లించాల్సి ఉంటుంది.ప్రభుత్వం తెలిపిన వివరాల మేరకు, రహదారుల అభివృద్ధి, ప్రమాదాల నియంత్రణ చర్యలు, ట్రాఫిక్ భద్రత మెరుగుదల కోసం ఈ నిధులను వినియోగించనున్నారు.రాష్ట్రంలో వాహనాల పెరుగుదలతో ట్రాఫిక్ సమస్యలు అధికమవుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.కొత్త నిబంధనల అమలుతో వాహనదారులు రిజిస్ట్రేషన్ సమయంలో అదనపు వ్యయం భరించాల్సి ఉంటుందని రవాణా శాఖ అధికారులు తెలిపారు. అయితే రహదారి భద్రత మెరుగుదల దృష్ట్యా ప్రజలు సహకరించాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.




### పెండింగ్ కేసులపై సీపీ

# సమగ్ర సమీక్ష

- -సీఎంఆర్ కేసుల్లో వేగం...
- -వైట్ కాలర్ నేరాలపై అవగాహన అవసరం
- -రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణకు ఆదేశాలు



**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 27 (ప్రజా జ్యోతి)**
నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల పురోగతిపై పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సమగ్ర సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు.


-మిగతా 2లో..


### నిధులను సకాలంలో

# వినియోగించాలి

- -సమగ్ర శిక్ష గ్రాంట్లు - పీఎం శ్రీ నిధులు
- -మార్చి మొదటి వారంలోగా వినియోగించాలి

కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 27. (ప్రజాజ్యోతి)**
సమగ్ర శిక్ష గ్రాంట్లు పీఎం శ్రీ పథకం కింద మంజూరైన నిధులను మార్చి నెల మొదటి వారంలోగా పూర్తిగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఎంఈఓలను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ ఎంఈఓ లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లాలోని అన్ని పీఎం శ్రీ పథకం కింద పాఠశాలల్లో సివిల్ వర్క్స్‌తో పాటు ఇతర ఇంటర్వెన్షన్ల వారీగా కేటాయించిన నిధులను


-మిగతా 2లో..




### పలు పోలీస్ స్టేషన్లల్లో

# ఎస్పీ ఆకస్మిక తనిఖీ

- -పోలీస్ సేవల పనితీరుపై కీలక సూచనలు
- -టెక్నాలజీ వినియోగం ద్వారా నేర పరిశోధన వేగవంతం చేయాలి
- -కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర


2

# పెండింగ్ కేసులపై సీపీ సమగ్ర సమీక్ష

నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులపై విశ్లేషణ చేసి అధికారులకు కీలక సూచనలు చేశారు. సమావేశంలో అన్ని డివిజన్ల ఏసీపీలు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సీఎంఆర్ కేసుల్లో వేగం అవసరం

సీఎంఆర్ కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని, సాక్ష్యాల సేకరణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని కమిషనర్ ఆదేశించారు. కోర్టుల్లో కేసుల ప్రాసిక్యూషన్ బలోపేతం చేయాలని, ఎక్కువకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యంగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. కేసుల పురోగతిని తరచూ సమీక్షిస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

వైట్ కాలర్ నేరాలపై కట్టుదిట్టమైన చర్యలు

నిజామాబాద్‌లో పెరుగుతున్న వైట్ కాలర్ నేరాలపై ప్రత్యేకంగా చర్చించారు. సైబర్ మోసాలు, బ్యాంకింగ్ ఫ్రాడ్‌లు, ఆర్థిక నేరాలు, నకిలీ పత్రాల తయారీ వంటి అంశాలపై కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, నివారణ చర్యలపై మార్గనిర్దేశం చేశారు. ప్రత్యేక బృందాల ఏర్పాటు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ప్రజల్లో అవగాహన కార్యక్రమాల నిర్వహణకు ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రణాళిక

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని కమిషనర్ పేర్కొన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాల్లో బ్లాక్ స్పాట్లను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. హైవేలను కలుపుతున్న లింక్ రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు వేయడం, రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉంటే నేషనల్, స్టేట్ హైవే అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.

అలాగే ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం, ఓవర్ స్పీడ్, త్రిబుల్ రైడింగ్, మైనర్ల వాహన వినియోగంపై ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని సూచించారు. రోడ్డు భద్రతా నిబంధనలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వా రెడ్డి, నిజామాబాద్ ఏసీపీ బి. ప్రకాష్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర రెడ్డి, సీటీసీ ఏసీపీ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, సీసీఆర్‌బీ సీఐ రమేష్, అంజయ్య, ఎంఎటిఒ శేఖర్ బాబు, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ శ్రీలత, సీఐలు, ఎస్సైలు, ఐటీ కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలు పోలీస్ స్టేషన్లల్లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ






కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 27. (ప్రజాజ్యోతి)

బాన్సువాడ పోలీస్ స్టేషన్ మరియు ఎల్లారెడ్డి డిఎస్పీ కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి, నేరాల నియంత్రణ, ప్రజల భద్రత మరియు పోలీస్ సేవల పనితీరుపై కీలక సూచనలు జారీ చేశారు.

ఈ సందర్శనలో జిల్లా ఎస్పీ అధికారులు పోలీస్ స్టేషన్లలో తక్షణ చర్యలు, రాత్రి గస్తీ పెంపు, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన దర్యాప్తు, మరియు బాధితుల పట్ల మర్యాదా ప్రవర్తనకు అధికారులను ఆదేశించారు.

అలాగే, టెక్నాలజీ వినియోగం ద్వారా నేర పరిశోధన వేగవంతం చేయడం, పోలీస్ సేవల నాణ్యతను మెరుగుపరచడం ముఖ్యంగా గుర్తుచేయబడ్డాయి.

ఇట్టి కార్యక్రమంలో బాన్సువాడ డిఎస్పీ బి. విఠల్ రెడ్డి, ఎల్లారెడ్డి డిఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు, బాన్సువాడ ఎస్ హెచ్ ఓ శ్రీధర్, బాన్సువాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, బిచ్కుంద సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి మరియు ఇతర ఎస్ఐలు పాల్గొన్నారు.

# కందకుర్తి పుష్కర ఘాట్లను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**రెంజల్, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి ):**

రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలో గల గోదావరి నది పుష్కర ఘాట్లను శుక్రవారం రోజున రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సందర్శించారు. గోదావరి పుష్కరాలు సమీపిస్తున్న నేపథ్యంలో అక్కడ ఉన్నటువంటి సౌకర్యాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. పుష్కరాల సమయంలోనే కాకుండా సాధారణ సమయాలలో కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారని అక్కడ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పుష్కరాల సమయంలో ఇక్కడికి లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి లోటుపట్లు లేకుండా అన్ని రకాల సదుపాయాలు కల్పించే విధంగా చూడాలని అధికారులకు ఆదేశించారు. అందులో భాగంగానే వాహనాలకు పార్కింగ్, మరుగుదొడ్లు వసతి గదులు తప్పనిసరిగా ఉండాలన్నారు. పుష్కర ఘాట్ల

వద్ద మెట్లు అవసరమైన మేరకు మరమ్మత్తులు చేయించాలన్నారు. ఘాట్ల వద్ద ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, వివిధ శాఖల అధికారులు,తహసీల్దార్ శ్రావణ్ కుమార్,ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్బయిన్ హందన్, గ్రంథాలయ చైర్మన్ అంకిరెడ్డి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, వివిధ గ్రామాల సర్పంచులు, గాయసూద్దిన్, జుబేరుద్దిన్, భానుచందర్, మాధవ్, మండల నాయకులు జావిదోద్దిన్, సాయి రెడ్డి, సురేందర్ గౌడ్,లచ్చువర్ నితిన్,సాయిబాబా గౌడ్, సాయ గౌడ్,రాజు, కార్తీక్, శ్రీకాంత్,రవి కిరణ్, బాబు, అబ్జాల్, ఉబెద్,యోగేష్,తదితరులు పాల్గొన్నారు.



# సిర్పూర్ గుట్ట వద్ద మృతదేహం గుర్తింపు

### నవంబర్‌లో గల్లంతైన వ్యక్తిగా గుర్తించిన పోలీసులు

నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 27 (ప్రజా జ్యోతి)మోపాల్ మండలంలోని సిర్పూర్ గ్రామ గుట్ట వద్ద శుక్రవారం ఉదయం ఒక గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. ఉదయం సుమారు 8 గంటల సమయంలో గ్రామానికి చెందిన గొర్రెల కాపరి గొర్రెలను మేతకు తీసుకెళ్లగా గుట్ట ప్రాంతంలో మృతదేహాన్ని గమనించి వెంటనే గ్రామస్థులకు, పోలీసులకు సమాచారం అందించాడు.సమాచారం అందుకున్న మోగ్పాల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అక్కడ లభ్యమైన దుస్తులు, వ్యక్తిగత వస్తువుల ఆధారంగా మృతుడు నవంబర్ నెలలో నమోదైన మిస్సింగ్ కేసు (క్రైం నెం. 170/2025)లో గల్లంతైన వ్యక్తి అని గుర్తించారు.మృతుడు ఈర్ల సాయిలు (64), తండ్రి లేట్ చిన్నులు, వృత్తి వ్యవసాయం, కులం ముదిరాజ్, నివాసం సిర్పూర్ గ్రామం, మోగ్పాల్ మండలానికి చెందినవారని పోలీసులు తెలిపారు.

అనంతరం సంఘటనా స్థలంలో పంచనామా నిర్వహించి, వైద్యులచే స్పాట్ పోస్ట్‌మార్టం చేయించారు. తదుపరి చట్టపరమైన ప్రక్రియలు పూర్తిచేసి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ జెడ్. సుష్మిత తెలిపారు.ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# నిధులను సకాలంలో వినియోగించాలి

వచ్చే నెల మొదటి వారంలోగా పూర్తిగా ఖర్చు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి మొదటి వారంలో నిబంధనలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించి, సివిల్ పనులు పూర్తి చేసి, సంబంధిత బిల్లులను ట్రెజరీలో సమర్పించాలని ఆదేశించారు. అవసరమైతే ట్రెజరీ అధికారులతో సంప్రదించి, పూర్తయిన పనులకు సంబంధించిన నిధులు వెంటనే విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వారం రోజుల్లో పనులు పూర్తి చేసి బిల్లులు సమర్పించాలని, నిర్దేశిత గడువులోగా మొత్తం పనులు పూర్తి చేసి నిధులు వినియోగించాలని ఎంఈఓలకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల వారీగా పనుల పురోగతిని ఎంఈఓలను అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, టీఎస్‌డబ్ల్యూఐ ఇంజినీర్ సంతోష్,ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి కల నెరవేరింది... రేవంత్ అన్నతో సాధ్యమైంది



### రాజంపేటలో ఇందిరమ్మ ఇళ్ల ఘన ప్రారంభం

రాజంపేట ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)
పేదల సొంతింటి స్వప్నాన్ని సాకారం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం రాజంపేట మండల కేంద్రంలో వేగంగా కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల ఆధ్వర్యంలో శుక్రవారం లబ్ధిదారుల కొత్త ఇళ్లకు ఘనంగా గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్రి చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పేదల పక్షపాతిగా పనిచేస్తోందని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు మండలంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేసి, ఎక్కువ సంఖ్యలో ఇళ్లు లబ్ధిదారులకు అందించామని వెల్లడించారు. గతంలో తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం మధ్యతరగతి కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చినా పూర్తి స్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. ప్రస్తుతం రాజంపేట మండల కేంద్రంలో మొదటి విడతగా సుమారు 70 ఇళ్లు మంజూరు చేసి, వాటిలో



అనేక ఇళ్లు పూర్తి దశకు చేరుకున్నాయని తెలిపారు. రెండో విడత ఇళ్ల పంపిణీ కూడా త్వరలో చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు నాణ్యతతో, అవసరమైన సౌకర్యాలతో నిర్మాణం జరుగుతున్నాయని, లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా షేక్షేక్ అస్మా బేగం, కొత్త ఇల్లు గృహప్రవేశం చేశారు. గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ ఇల్లు ప్రారంభించి లబ్ధిదారులకు నూతన వస్త్రాలు, సారె బహూకరించారు. ఉప సర్పంచ్ మీర్ ఇమ్రాన్ అలీ, 8వ వార్డు సభ్యులు దాగ్గారి నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దపల్లి వీరన్న, మండల అధ్యక్షులు యాదవ రెడ్డి, జూకంటి సుధాకర్ రెడ్డి, బెస్త చంద్రం, తోడంగల సిద్ధరాములు, సాయిబాబా పటేల్, శ్రీరామ్ సురేష్, ఆముదాల సురేష్, పందుల చిన్నస్వామి, ఎండి జమీల్, పొందుర్తి గ్రామ సర్పంచ్ గురుగుల బాబు తదితరులు హాజరయ్యారు. "పేదింటి కల నెరవేరింది... రేవంత్ అన్నతో సాధ్యమైంది" అంటూ పలువురు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాసం కల్పించడం ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబిస్తోందని నాయకులు పేర్కొన్నారు.

# ప్రశాంతంగా గ్రామ సభ

**- సర్పంచ్ బండి ప్రవీణ్**



**రామారెడ్డి ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి నూతన పాలక వర్గం కొలువుదీరిన సందర్భంగా తొలిసారిగా శుక్రవారం గ్రామ సభను నిర్వహించడం జరిగింది. సభ అధ్యక్షత గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యుల సమక్షంలో గ్రామ కార్యదర్శి ప్రశాంత్ సభను ప్రారంభించారు. ఆదాయవ్యాయాలను ప్రజలకు వివరించి తెలిపారు. గ్రామ అభివృద్ధి గురించి సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు. తదుపరి గ్రామంలో అభివృద్ధి పనులపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా సంబంధిత శాఖ అధికారులు అభివృద్ధి పురోగతిని వివరించారు.
గ్రామ సభకు హాజరుకాని సంబంధిత శాఖల పై చర్య నిమిత్తమై శాఖపరమైన నోటీసులు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో వార్డు సభ్యులు, మాజీ అధికార ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఒకే రోజులో 119 మందికి కోర్టు శిక్షలు

**- 1,18,100/- జరిమానా విధింపు**
**- 17 మందికి ఒక రోజు జైలు శిక్షతో పాటు జరిమానా విధింపు**
**- జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర,**


**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 27. (ప్రజాజ్యోతి)**
జిల్లాలో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతూ, అనేక ప్రాణనష్టాలు మరియు కుటుంబాల దుఃఖాలకు కారణమవుతున్న నేపథ్యంలో, కామారెడ్డి జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిరంతరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని కోర్టులో హాజరు పరుస్తున్నారు.
శుక్రవారం నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో మొత్తం 119 కేసులు నమోదు కాగా, కోర్టు ద్వారా ?1,18,100/- జరిమానా విధించబడింది. పోలీస్ స్టేషన్ వారీగా కామారెడ్డి -- 49 కేసులు (12 కి మంది జైలు), దేవునిపల్లి -- 8 కేసులు (ఒకరికి జైలు), భిక్నూర్ -- 21 కేసులు, బీబీపేట -- 2 కేసులు (ఒకరికి జైలు), దోమకొండ--5 కేసులు (2 మంది జైలు), సదాశివనగర్ -- 4 కేసులు, తాడ్వాయి -- 1 కేసు, ఎల్లారెడ్డి -- 5 కేసులు,



నాగిరెడ్డిపేట్ -- 1 కేసు (ఒకరికి జైలు) నమోదు అయ్యాయి. వీరిలో మొత్తం 17 మందికి ఒక రోజు జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడింది.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ,..
"మద్యం సేవించి వాహనం నడపడం మీ ప్రాణాలకు మాత్రమే కాదు, ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పుగా మారుతుంది. మీ కుటుంబం మరియు సమాజ భద్రతను దృష్టిలో ఉంచుకొని మద్యం మత్తులో వాహనం నడపకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. సురక్షిత ప్రయాణం కల్పించడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు.

# ఒలంపియాడ్ టాలెంట్ టెస్ట్‌లో విజయం

**-- శ్రీ చైతన్య పాఠశాల**



**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)**
కామారెడ్డి శ్రీ చైతన్య పాఠశాలలో ఐఎన్‌టిఎస్ఓ పరీక్ష ఫలితాలు వెలువడడం జరిగింది. ఇందులో గ్రాండ్ ప్రైజ్ గా లెనోవా ల్యాప్టాప్ ను అమ్ముల అభిరాం గెలుచుకున్నాడు. ఈ విజయాలలో భాగంగా కన్సోలేషన్ బహుమతి గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్ 57 మంది విద్యార్థులు, మెరిట్ సర్టిఫికెట్స్ 98 మంది విద్యార్థులు, స్పెషల్ ప్రైస్ గోల్డ్ మెడల్స్ 7, మొత్తం 173 బహుమతులు కామారెడ్డి శ్రీ చైతన్య విద్యార్థులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల ప్రిన్సిపాల్ సంపత్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల నుంచి 173 బహుమతులు గెలుచుకోవడం ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు. అలాగే అమ్ములు అభిరామ్ లాప్టాప్ గెలుచుకోవడం పాఠశాలకు గర్వకారణంగా ఉందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ జిఎం రాజు, కోఆర్డినేటర్ మహిపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ సంపత్ కుమార్,పాఠశాల డీన్ రాకేష్, సి బ్యాచ్ ఇంచార్జ్ స్వామి, మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.


## పశువుల షెడ్డు కు భూమి పూజ

**రామారెడ్డి ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండలంలో గల గొల్లపల్లి గ్రామంలో పశువుల షెడ్డు భూమి పూజ చేయడం జరిగింది. గొల్లపల్లి సర్పంచ్ కిషన్ యాదవ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ లు, సెక్రెటరీ జనార్ధన్, పశువుల షెడ్డు రెడ్డి లావణ్య మల్లేష్, భూమి పూజ గొల్లపల్లి సర్పంచ్ కిషన్ యాదవ్ పాలకవర్గం ఆధ్వర్యంలో శంకుస్థాపన చేయడం జరిగింది.




## లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి

**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండలంలోని రాఘవపల్లి గ్రామంలో లబ్ధిదారులకు గ్రామా సర్పంచ్ గంగామణి మల్లేష్ ఆధ్వర్యంలో గురువారం గ్రామానికి చెందిన మునిగిరి భూదేవ్వ,పసులాది బాబుకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిష్టాఫర్,మరియు గ్రామా పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్లిన ఆర్డీఓకు సన్మానం

**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి):**
ఎల్లారెడ్డి ఆర్డీఓగా విధులు నిర్వహించి చేవెళ్లకు బదిలీపై వెళ్తున్న ఆర్డీవో పార్థసింహారెడ్డికి శుక్రవారం ఎల్లారెడ్డి ఆర్డీఓ కార్యాలయంలో నాగిరెడ్డిపేట మాజీ జడ్పీటీసీ ఉమన్నగారి మనోహర్ రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్డివో పార్టసింహారెడ్డి విధి నిర్వహణలో క్రమశిక్షణతో పనిచేస్తూ మున్సిపల్ ఎన్నికలను



ప్రశాంతంగా నిర్వహించారని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా సేవలు అందించారని కొనియాడారు. ఇక్కడి నుండి బదిలీపై వెళ్లడం స్థానిక ప్రజలకు బాధకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని, అయినప్పటికీ ఆయన చేసిన సేవలు ప్రజల మదిలో నిలిచిపోతాయని తెలిపారు.

# ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలే లక్ష్యం





## జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

**నిజాంసాగర్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 27**

మహమ్మద్ నగర్ మండలంలోని తెల్గాపూర్, హాసన్‌పల్లి గ్రామాలలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు శంకుస్థాపన చేశారు. అలాగే గాలిపూర్ గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సుమారు రూ. 52 లక్షల వ్యయంతో చేపడుతున్న ఈ పనులు పూర్తయిన అనంతరం గ్రామస్థులకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి రానున్నాయి. గ్రామ పంచాయతీ భవనాలు నిర్మితమైతే గ్రామ పరిపాలన మరింత సౌకర్యవంతంగా సాగుతుందని, ప్రజలకు ప్రభుత్వ సేవలు త్వరితగతిన అందేలా అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే అంగన్‌వాడీ భవనం నిర్మాణంతో చిన్నారులకు సురక్షిత వాతావరణంలో విద్య, పోషకాహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జుక్కల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. తాగునీరు, రహదారులు, విద్య, ఆరోగ్యం వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి పథంలో నడిపించడమే తన ప్రధాన లక్ష్యమని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని పార్టీ నాయకులకు సూచించారు. ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, నాయకులు గుర్రపు శ్రీనివాస్, సర్పంచులు గంగి రమేష్, మేఘన నగేష్, గోరుగంటి కిరణ్,బోయిని హరిన్, సయ్యద్ రఫీ, గజ్జల జీవన్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు శారద, జిల్లా ఎస్టి సెల్ ఉపాధ్యక్షుడు లోక్య నాయక్,అబ్దుల్ కాలేక్, నాగభూషణం గౌడ్, మల్లయ్యగారి ఆకాష్, సంతోష్ రాథోడ్, లక్ష్మీ కాంత్ రెడ్డి, మోయిన్, భూమా గౌడ్, భాస్కర్ రెడ్డి, మంగలి చిన్న రాములు, తహసిల్దార్ లత, పంచాయతీరాజ్ శాఖ డిఈ మధుబాబు, డిఎల్పిఓ ప్రసాద్ రావు, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, ఎంపీఓ అనిత రెడ్డి, ఏఈ సాయి తేజ, ఐసిడిఎస్ సిడిపిఓ సౌభాగ్య, సూపర్వైజర్ రాజేశ్వరి, వజ్ర, పంచాయతీ కార్యదర్శులు శిరీష, రామకృష్ణ, గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు మద్దతు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# గ్రామ స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

## గ్రామ సర్పంచ్ అంజలీదేవి



**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జనవరి 27**

నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్ రావుపల్లి గ్రామంలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అంజలీదేవి ఆధ్వర్యంలో గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ పలు చర్యలు చేపట్టారు. గ్రామ పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమంతో పాటు చెట్లకు నీరు పోసి పర్యావరణ పరిరక్షణకు కృషి చేశారు. గ్రామాభివృద్ధి, స్వచ్ఛత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన గ్రామం ఆరోగ్యకరమైన సమాజానికి దారితీస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ఉప సర్పంచ్ మల్లయ్య, వార్డ్ మెంబర్ లక్ష్మీతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు



**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఫిబ్రవరి 23న ప్రారంభమైన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. మొదటి విడతలో మండలంలోని 13 గ్రామాలకు చెందిన 112 వార్డు సభ్యులకు వార్డు సభ్యుల విధులు,బాధ్యతలు పంచాయితీరాజ్ చట్టంపై శిక్షణ ఇచ్చినట్లు ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. వార్డు సభ్యులు గ్రామపంచాయతీ విధులు,నిధులు,వార్డు సభ్యుల బాధ్యతలపై శిక్షణలో నేర్చుకున్న విషయాలను గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలని ఎంపీడీఓ సూచించారు. అనంతరం వార్డు సభ్యులకు శిక్షణ పత్రాలు అందజేశారు. రెండవ విడతలో మిగతా 14 గ్రామపంచాయితీలకు మార్చి 2వ తేదీ నుండి 7వ తేదీ వరకు శిక్షణ తరగతులు జరుగుతాయని ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ప్రకాష్,పంచాయితీ కార్యదర్శులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో గ్రామాభివృద్ధికి పిలుపు



**నిజాంసాగర్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 27**

నిజాంసాగర్ మండలంలోని మంగ్లూర్ గ్రామాన్ని శుక్రవారం మండల ప్రత్యేక అధికారి వామన్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను సమీక్షించి, లబ్ధిదారులతో మాట్లాడారు. ఇళ్ల నిర్మాణం నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అవసరమైన నిర్మాణ సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో చేపట్టిన ఇతర అభివృద్ధి పనులు, మౌలిక వసతుల పురోగతిని పరిశీలించారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై గ్రామస్తుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గ్రామ అభివృద్ధి సమగ్రంగా కొనసాగాలంటే ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్మల రాజు, పంచాయతీ కార్యదర్శి రమ్యశ్రీ, టెక్నికల్ అసిస్టెంట్ ప్రభాకర్, ఎఫ్ఏ అంజయ్య, కారోబార్ నందు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగా వైభవంగా
# పెద్దమ్మ తల్లికి బోనాలు

**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి27 (ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని వాడి గ్రామంలో పెద్దమ్మతల్లి వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం పెద్దమ్మ తల్లికి బోనాల పండుగను అంగరంగా వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు ప్రతి ఇంటి నుంచి అందంగా అలంకరించిన బోనాలను నెత్తిన పెట్టుకొని గ్రామంలోని ప్రధాన వీధులగుండా బోనాల ఊరేగింపు నిర్వహించారు. డప్పు చప్పుళ్ల ,డీజే సప్పుల మధ్య గ్రామస్థులు నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని పూజలు చేసారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు,భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# గాంధారిలో వరి, జొన్న పంటల పరిశీలన

## ఎరువుల దుకాణాలు, పీఏసీఎస్‌ల తనిఖీలు



**గాంధారి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలో వ్యవసాయ పంటల పరిస్థితిని మండల వ్యవసాయ అధికారి రాజలింగం శుక్రవారం సమీక్షించారు. ఏఈఓలతో కలిసి గండివేట్, సర్వాపూర్ గ్రామాలలోని వరి, జొన్న పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా పంటల్లో కనిపిస్తున్న తెగుళ్లు, వ్యాధులను పరిశీలించి, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పంటలకు నష్టం కలగకుండా తగిన నివారణ చర్యలను వెంటనే చేపట్టాలని, వ్యవసాయ అధికారుల సూచనల మేరకు మందులు పిచికారీ చేయాలని రైతులకు తెలిపారు. వాతావరణ మార్పుల దృష్ట్యా పంటలను తరచూ పరిశీలించడం అవసరమని ఆయన అన్నారు. అనంతరం గండివేట్, గౌరారం గ్రామాల్లోని ఎరువుల దుకాణాలు మరియు పీఏసీఎస్ కేంద్రాలను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లు, యూరియా నిల్వలను పరిశీలించి, రికార్డులను ధృవీకరించారు. ఎరువుల సరఫరాలో ఎలాంటి అవకతవకలు జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగుతుందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.



# జాతీయ స్థాయికి నామినేట్ అయిన మాందాపూర్ ప్రాథమిక పాఠశాల

## ప్రధానోపాధ్యాయులు చింతల ప్రభాకర్‌కు ఘన సన్మానం

**బాన్సువాడ ఆర్సి, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి జిల్లా బిబిపేట మండలం మాందాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల జాతీయ స్థాయిలో ఎస్‌హెచ్‌వీఆర్ (ఎస్ హెచ్ వి ఆర్) రేటింగ్స్‌లో నామినేట్ కావడం విశేషంగా నిలిచింది. గ్రామీణ స్థాయిలో ఉన్న ఒక ప్రభుత్వ పాఠశాల జాతీయ స్థాయికి ఎదగడం జిల్లా విద్యా రంగానికి గర్వకారణమైంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి రాజు మాందాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతల ప్రభాకర్‌ను శాలువా, మెమెంటోతో ఘనంగా సన్మానించారు.
జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ప్రభుత్వ పాఠశాలను తీసుకెళ్లడం ఎంతో గొప్ప సాధన అని ప్రశంసించారు. విద్యార్థుల ప్రతిభాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు చింతల ప్రభాకర్ కృషి ప్రశంసనీయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కూడా




నాణ్యమైన విద్యను అందించగలవని మాందాపూర్ పాఠశాల నిరూపించిందని, ఇతర పాఠశాలలకు ఇది ఆదర్శంగా నిలుస్తుందని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ విజయం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థుల సమిష్టి కృషి ఫలితమని ప్రధానోపాధ్యాయులు చింతల ప్రభాకర్ తెలిపారు. జాతీయ స్థాయిలో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి కొనసాగిస్తామని ఆయన అన్నారు.

# కామారెడ్డి జిల్లా సి.ఆర్.పి అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి**

ఏకగ్రీవ ఎన్నికలతో ఐక్యత చాటిన సభ్యులుసి.ఆర్.పిల హక్కుల పరిరక్షణ, సేవా భద్రత కోసం సమిష్టిగా పోరాటం -- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణరాష్ట్ర క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా క్లస్టర్ రిసోర్స్ పర్సన్ (సి.ఆర్.పి) అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. జరిగిన ఎన్నికల్లో మొత్తం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సభ్యుల ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. సభలో జిల్లా నలుమూలల నుండి భారీ సంఖ్యలో సి.ఆర్.పిలు హాజరై సంఘ ఐక్యతను చాటారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడగా, సభ్యుల సమ్మతితో నూతన కమిటీ ఏర్పడింది.

నూతన కార్యవర్గ సభ్యులు
జిల్లా అధ్యక్షుడు: బోడ రాములుజిల్లా జనరల్ సెక్రటరీ: భీమన్న
జిల్లా కోశాధికారి: నర్సింలుజిల్లా ప్రచార కార్యదర్శి: కాళిదాస్
మహిళా అధ్యక్షురాలు: రాధామహిళా కార్యదర్శి: సరోజ
డివిజన్ ఇన్‌చార్జీలుకామారెడ్డి డివిజన్ -- సాయి రెడ్డి
ఎల్లారెడ్డి డివిజన్ -- సాయిలుబాన్సువాడ డివిజన్ -- సాయిలు
గౌరవ అధ్యక్షుడు: శ్రీధర్ కుమార్హక్కుల సాధన దిశగా కార్యాచరణ

ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ సి.ఆర్.పిల సమస్యల పరిష్కారం సంఘ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా:
సి.ఆర్.పిల సేవా భద్రతసముచిత వేతనాలు మరియు అలవెన్సులు
పదోన్నతుల అంశం



శిక్షణా అవకాశాల విస్తరణ
వృత్తి అభివృద్ధికి అవసరమైన విధాన మార్పులుఇవన్నీ సాధించేందుకు నూతన కమిటీ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా సి.ఆర్.పిల ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ, ప్రభుత్వంతో సత్సంబంధాలు కొనసాగించి సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సంఘం బలోపేతానికి ప్రతి సభ్యుడు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

సభ్యుల ఆనందం -- ఆశావహ వాతావరణం
నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు సభలో ఘనంగా అభినందనలు తెలిపారు. వారి నాయకత్వంలో సి.ఆర్.పిల సమస్యలు పరిష్కారమవుతాయని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. సంఘానికి మంచి పేరు తీసుకురావడమే తమ లక్ష్యమని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.
ఈ కార్యక్రమం కామారెడ్డి జిల్లాలో సి.ఆర్.పిల ఐక్యతకు, సంఘ బలోపేతానికి నూతన దిశానిర్దేశం చేసిన కీలక ఘట్టంగా నిలిచింది.

# షాప్దిపూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణపై కఠిన మార్గదర్శకాలు

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి**
సమయపాలన, పరిశుభ్రత, ఆన్లైన్ ఎంట్రీలు తప్పనిసరి
నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు -- సిడిపిఓ పద్మ
కామారెడ్డి మండలం షాప్దిపూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఐసిడిఎస్ కామారెడ్డి ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఇన్‌చార్జి సిడిపిఓ పద్మ, సూపర్వైజర్ పద్మజ పాల్గొని అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు కఠిన మార్గదర్శకాలు జారీ చేశారు. అంగన్వాడీ కేంద్రాలు పిల్లల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్యాభివృద్ధికి కీలకమైనవని, అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వర్తించాలని అధికారుల సూచించారు.
సెంటర్ సమయాలు కచ్చితంగా పాటించాలిప్రతి అంగన్వాడీ సెంటర్‌ను ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు నిర్వహించడం తప్పనిసరి. సెంటర్ ఓపెనింగ్, ఆయా హాజరు నమోదు ఉదయం 9:30 లోపు పూర్తి చేయాలి. స్కూల్ పిల్లల హాజరు 11 గంటల లోపు నమోదు చేయాలి. గర్భిణీలు, బాలల హాజరు ఫోటో క్యాప్చర్ చేసి వెంటనే ఆన్లైన్‌లో నమోదు చేయాలి. నిబంధనలు పాటించకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
ఆన్లైన్ రికార్డులు -- సమయానికి నమోదు
ప్రతి నెల 1వ తేదీ నుండి 5వ తేదీ లోపు పిల్లల ఎత్తు, బరువు (గ్రోత్ మానిటరింగ్) తీసి ఆన్లైన్ ఎంట్రీ చేయాలి.
1వ తేదీ నుండి 15వ తేదీ లోపు ఏ ఎల్ ఎం ఎస్ సి, వి హెచ్ ఎస్ ఎన్ డి ఐ వి హెచ్ ఎస్ ఎన్ డి కార్యక్రమాలు నిర్వహించి వివరాలు అప్లోడ్ చేయాలి.
ఎన్ ఎస్ టి ఎస్ పోషణ ట్రాకర్‌లో ప్రీ-స్కూల్ పిల్లలకు తప్పనిసరిగా మ్యాపింగ్ చేయాలి. ప్రతి నాలుగవ శనివారం ఈ సి సి ఈ కార్యక్రమం నిర్వహించి ఫోటోలు సంబంధిత గ్రూప్‌లో పంపాలి. ప్రతి సెంటర్‌లో తప్పనిసరి సదుపాయాలుఫిర్యాదుల పెట్టెచెత్త బుట్టలుమెనూ చార్ట్ఎస్ ఎస్ ఎఫ్ టి చార్ట్సందర్శకుల రిజిస్టర్
సెంటర్‌ను టైమ్ టేబుల్ ప్రకారం శుభ్రంగా, క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు.
పోషకాహార నాణ్యతపై స్పష్టమైన ఆదేశాలు
పిల్లలకు అందించే ప్రతి గుడ్డు కనీసం 50 గ్రాములు ఉండాలని తెలిపారు. చిన్న సైజ్ గుడ్లు స్వీకరించవద్దని హెచ్చరించారు. పిల్లల ఆరోగ్యంపై ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.
కఠిన పర్యవేక్షణ
కలెక్టర్, ఫుడ్ కమిషన్ అధికారులు, సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. లోపాలు గుర్తిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు. షాప్దిపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలను ఆదర్శ కేంద్రాలుగా తీర్చిదిద్దాలని అధికారులు పిలుపునిచ్చారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలుశిక్ష



**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండల పరిధిలో మద్యం తాగి వాహనం నడిపిన ఓ వ్యక్తికి ఒక రోజు జైలుశిక్ష విధిస్తూ ఎల్లారెడ్డి న్యాయమూర్తి సుష్మ తీర్పు చెప్పినట్లు నాగిరెడ్డిపేట్ ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం రామాయిపల్లి గ్రామానికి చెందిన నరేందర్ గౌడ్ మద్యం తాగి వాహనం నడుపుతుండగా నాగిరెడ్డిపేట పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా పట్టుపడడంతో ఒక్క రోజు జైలు శిక్ష 11వందల జరిమానాను న్యాయస్థానం విధించినట్లు ఎస్సై తెలిపారు. మద్యం సేవించి ఎవరైనా వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలుశిక్ష తప్పదని హెచ్చరించారు.


# దోమకొండ గురుకుల బాలికల పాఠశాలలో భోజన నాణ్యతపై ఫిర్యాదులు



**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి**
తల్లిదండ్రుల ఆందోళనకు వెంటనే స్పందించిన టీజీపీఏ జిల్లా కమిటీ
విద్య, వైద్యం, శానిటేషన్, భద్రతపై సమగ్ర పరిశీలన -- లోపాలు పునరావృతం కాకుండా చర్యలుదోమకొండలోని గురుకుల బాలికల పాఠశాల దోమకొండ లో విద్యార్థినులకు వడ్డిస్తున్న భోజనం సరిగా వండడం లేదని, పలుకు పలుకుగా అన్నం వండుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని వారు జిల్లా కమిటీ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన టీజీపీఏ కామారెడ్డి జిల్లా కమిటీ పాఠశాలను సందర్శించి పరిస్థితులను సమీక్షించింది. జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి సుధాకర్ ఆదేశాల మేరకు జరిగిన ఈ తనిఖీలో గౌరవ అధ్యక్షులు దుబ్బాక శంకర్, జనరల్ సెక్రటరీ భూంపల్లి బాల్ రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొత్తూరు రాజేశ్వర్ మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. టీజీపీఏ మహిళా వింగ్ అధ్యక్షురాలు సుధారాణి, కరుణ, సుజాత తదితరులు కూడా హాజరయ్యారు.

**భోజన నాణ్యతపై సమగ్ర చర్చ**
డైనింగ్ హాల్‌ను ప్రత్యక్షంగా పరిశీలించిన కమిటీ సభ్యులు భోజన తయారీ విధానం, వంటశాల పరిశుభ్రత, వడ్డింపు విధానం తదితర అంశాలపై సిబ్బందితో చర్చించారు. విద్యార్థినుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పోషకాహార ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.
విద్యా, వైద్య, శానిటేషన్ విభాగాల పరిశీలన
కేవలం భోజన సమస్యకే పరిమితం కాకుండా పాఠశాలలోని:
విద్యా బోధన విధానంవైద్య సదుపాయాలుశానిటేషన్ పరిస్థితులువాష్‌రూమ్‌ల పరిశుభ్రతహాస్టల్ గదుల నిర్వహణడైనింగ్ హాల్ పరిసరాలుఅన్నింటినీ సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థినుల భద్రతకు కీలకమైన పీడీ ),
పిఈటీ, హెల్త్ సూపెర్వైజర్ ,విధులు, టైమింగ్స్ మరియు బాధ్యతలపై కూడా వివరాలు సేకరించారు. సమావేశంలో ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ స్పందిస్తూ, ఏవైనా లోపాలు జరిగి ఉంటే వెంటనే సరిదిద్దుతామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఫిర్యాదులు రాకుండా భోజన నాణ్యత, పరిశుభ్రత, పర్యవేక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**విద్యార్థినుల సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యం**
టీజీపీఏ జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థినుల ఆరోగ్యం, భద్రత విషయంలో రాజీ ఉండబోదని స్పష్టం చేశారు. తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పాఠశాల నిర్వహణ ఉండాలని సూచించారు. అవసరమైతే మళ్లీ సమీక్ష నిర్వహిస్తామని కూడా పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదుపై తక్షణ స్పందనతో పాఠశాలను సందర్శించిన జిల్లా కమిటీ చర్యలు ప్రశంసనీయమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థినుల సంక్షేమం కోసం తీసుకున్న ఈ చర్య జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.



## ప్రభుత్వ ఉపాధ్యాయుడికి వీడ్కోలు సమావేశం

**బీర్కూర్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 27**
బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎన్నో సంవత్సరాలుగా సేవలందించిన ఉపాధ్యాయుడు గణేష్ పదవి విరమణ చేయడం గ్రామ ప్రజల్లో, విద్యార్థుల్లో భావోద్వేగ వాతావరణాన్ని నెలకొల్పింది. విద్యార్థుల అభ్యాసాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన ఆయన సేవలు గ్రామ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి.

**విద్యార్థుల అభ్యున్నతికి అంకితభావం**
గణేష్ తన సేవా కాలంలో విద్యార్థులకు అక్షర జ్ఞానం మాత్రమే కాకుండా మంచి విలువలు, క్రమశిక్షణ, సమాజపట్ల బాధ్యతను నేర్పించారు. బోధనలో సరళత, విద్యార్థులతో అనురాగభావం, పాఠ్యాంశాలను ఆసక్తికరంగా వివరించే నైపుణ్యం వల్ల ఆయనకు విద్యార్థుల మధ్య ప్రత్యేక స్థానముంది.

**పాఠశాల అభివృద్ధిలో పాత్ర**
పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన చురుకైన పాత్ర పోషించారు. విద్యార్థుల హాజరు పెంపు, పాఠశాల పరిశుభ్రత, విద్యా ప్రమాణాల మెరుగుదల వంటి అంశాల్లో కృషి చేసి పాఠశాల ప్రతిష్టను పెంచారు. గ్రామ పెద్దలు, తల్లిదండ్రులతో సమన్వయం చేసుకుంటూ విద్యా వాతావరణాన్ని బలోపేతం చేశారు.

**వీడ్కోలు సభలో భావోద్వేగ క్షణాలు**
పదవి విరమణ సందర్భంగా నిర్వహించిన వీడ్కోలు సభలో సహ ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొని ఉపాధ్యాయుడు గణేష్ సేవలను కొనియాడారు. విద్యార్థులు గురువు గారి పట్ల తమ కృతజ్ఞతను వ్యక్తం చేయగా, సహచరులు ఆయనతో గడిపిన మధుర జ్ఞాపకాలను స్మరించుకున్నారు. సత్కారం, స్మారక చిహ్నాల ప్రదానం కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకువచ్చాయి.

**సమాజానికి కొనసాగుతున్న మార్గదర్శకత్వం**
పదవి విరమణ అనంతరం కూడా ఉపాధ్యాయుడు గణేష్ తన అనుభవంతో సమాజానికి మార్గదర్శకుడిగా నిలుస్తారని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పిల్లలకు మార్గనిర్దేశం చేయడం, విద్యాపట్ల ఆసక్తి పెంపు కోసం కృషి చేయడం ద్వారా ఆయన సేవ కొనసాగుతుందని తెలిపారు.

**ముగింపు**
గణేష్ సార్ పదవి విరమణ ఒక ఉపాధ్యాయుడి ఉద్యోగ ముగింపు మాత్రమే కాదు; అనేక మంది విద్యార్థుల జీవితాల్లో వెలిగించిన జ్ఞాన దీపానికి గౌరవప్రద వందనం. ఆయన బోధనలు, విలువలు, సేవా తపన విద్యార్థుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకన్న, సర్పంచ్ మనెవ్వ గంగోండ, ఉపాధ్యాయులు ప్రసన్న లత, రాధాకృష్ణ, శ్రీధర్ జెట్టి, బాల్రాజ్, వెంకటేశం, హాజీ, నాగరాజు, ప్రసాద్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.



## క్యాసం పల్లి ప్రభుత్వ పాఠశాలలో
# హెడ్మాస్టర్ గీత పదవీ విరమణ వేడుక



**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి**
సేవలకు నివాళిగా గ్రామం మొత్తం ఏకతాటిపైకామారెడ్డి మండలం క్యాసం పల్లి ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయురాలు గీత గారి వీడ్కోలు సభను గ్రామ ప్రజలు, విద్యాశాఖ అధికారులు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి రాజు, మండల విద్యాశాఖాధికారి ఎల్లయ్య ముఖ్య అతిథులుగా హాజరై ప్రధానోపాధ్యాయురాలు గీత గారి సేవలను కొనియాడారు.గ్రామ సర్పంచ్ ఆడప శ్యామ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. అనంతరం ప్రధాన ఉపాధ్యాయురాలు గీత గారికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి ఘన సన్మానం చేశారు.

**మూడు సంవత్సర్రాల సేవలు**
**అభివృద్ధి దిశగా అడుగులు**
గత మూడు సంవత్సరాలుగా ప్రధాన ఉపాధ్యాయులుగీత ఈ పాఠశాలలో సేవలందిస్తూ విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో విశేష పాత్ర పోషించారు. పాఠశాలలో విద్యా వాతావరణాన్ని అభివృద్ధి చేసి, పలు ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేశారు. విద్యార్థుల హాజరు శాతం పెరగడం, పరీక్షల ఫలితాల్లో మెరుగుదల రావడం, పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావడం వంటి అంశాలలో ఆమె కృషి ప్రశంసనీయమని అధికారులు పేర్కొన్నారు.
డిఈఓ రాజు మాట్లాడుతూ, “ప్రధాన ఉపాధ్యాయులు గీత గారి సేవలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేశాయి. ఆమె వంటి అంకితభావం గల ఉపాధ్యాయులు విద్యా రంగానికి ఆదర్శం” అని అన్నారు. ఎంఈఓ ఎల్లయ్య మాట్లాడుతూ, “పదవీ విరమణ అనేది సేవలకు ముగింపు కాదు, ఒక కొత్త దశకు ఆరంభం” అని పేర్కొన్నారు.

**భావోద్వేగంగా స్పందించిన గీత**
ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గీత మాట్లాడుతూ, “పదవీ విరమణలు, బదిలీలు సహజమే. కానీ ఈ పాఠశాల, సహచర ఉపాధ్యాయులు, గ్రామ ప్రజల అనురాగం ఎప్పటికీ మరువలేనిది. నాకు ఇచ్చిన సహకారానికి అందరికీ కృతజ్ఞతలు” అని భావోద్వేగంతో తెలిపారు.కార్యక్రమం ముగింపులో గీత గారికి జ్ఞాపికలు అందించి, ఆమె భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షిస్తూ సభ ముగిసింది. గ్రామ ప్రజలు, విద్యార్థులు కలిసి గీత గారికి ఘన వీడ్కోలు పలికారు.



## గొల్లపల్లి గ్రామంలో అభివృద్ధి కార్యాచరణపై గ్రామ సభ

**-సర్పంచ్ అటికేల కిషన్ యాదవ్ అధ్యక్షతన విస్తృత చర్చలు**
**- పలు కీలక నిర్ణయాలు**

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి**
గొల్లపల్లి గ్రామంలో అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాలపై విస్తృత చర్చలతో గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అటికెల కిషన్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం గ్రామ ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మర్రి మధు, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సెక్రటరీ జనార్ధన్, ప్రభుత్వ పాఠశాల సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఎలక్ట్రిసిటీ శాఖ అధికారులు, వివిధ ప్రభుత్వ విభాగాల సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ సభ ప్రారంభంలో గ్రామ అభివృద్ధి నివేదికను సమర్పించగా, అనంతరం ప్రజల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు.

**మౌలిక వసతులపై సుదీర్ఘ చర్చ**
గ్రామంలో వీధి లైట్లు సరిగా వెలగకపోవడం, కొన్ని ప్రాంతాల్లో కొత్త లైట్లు అవసరం ఉండటం వంటి అంశాలను ప్రజలు ప్రస్తావించారు. దీనిపై ఎలక్ట్రిసిటీ శాఖ అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులు, పైప్ లైన్ లీకేజీలు, నీటి ఒత్తిడి సమస్యలపై ప్రజలు వివరించారు. తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సర్పంచ్ అధికారులను ఆదేశించారు.
సీసీ రోడ్ల నిర్మాణం, పెండింగ్ పనుల పూర్తి, కాలువల శుభ్రత, పారిశుధ్య నిర్వహణ, చెత్త తొలగింపు వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు.

**పన్నుల వసూళ్లు -- అభివృద్ధికి ఆధారం**
ఇంటి పన్నుల చెల్లింపు విషయంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. పంచాయతీ అభివృద్ధికి పన్నులు ముఖ్యమైన వనరులని సర్పంచ్ అధికార కిషన్ యాదవ్ తెలిపారు. సమయానికి పన్నులు చెల్లించాలని గ్రామ ప్రజలను కోరారు.

**విద్య, ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక దృష్టి**
ప్రభుత్వ పాఠశాల సిబ్బంది విద్యా ప్రమాణాల మెరుగుదలపై సూచనలు చేశారు. ఆశా వర్కర్లు గ్రామంలో ఆరోగ్య సేవల అమలు, గర్భిణీ స్త్రీలు, చిన్నారుల ఆరోగ్యంపై వివరించారు. అంగన్వాడీ టీచర్లు పిల్లల పోషణ, హాజరు, సంక్షేమ పథకాల అమలుపై సమాచారం అందించారు.

**ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి**
సర్పంచ్ అటికేల కిషన్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని, గ్రామ సభలో తీసుకున్న నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఉప సర్పంచ్ మర్రి మధు గ్రామ ఐక్యత, సహకారం అవసరమని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ సెక్రటరీ జనార్ధన్ సమావేశాన్ని సమన్వయం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలు, సూచనలు తెలియజేయడం ద్వారా గ్రామాభివృద్ధికి బలమైన పునాది వేశారు. ఈ గ్రామ సభ విజయవంతంగా ముగిసింది.



# ఉపాధ్యాయుల మనోస్థైర్యం దెబ్బతినేలా ఆకునూరి మురళి నివేదిక

## ఖండించిన టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి**

తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి నిన్న సమర్పించిన తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ నివేదికలో కొన్ని సానుకూల అంశాలున్నప్పటికీ, స్థూలంగా చూసినట్లయితే విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించే విధంగా ఉన్నదని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం తీవ్రంగా ఖండించారు.

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో నిర్వహింపబడుతున్నటువంటి విద్యాసంస్థలను బలోపేతం చేసి మౌలిక సౌకర్యాలు కల్పించి, సరిపడా ఉపాధ్యాయులను నియమించాల్సి ఉండగా, మరొక కొత్త విధానాన్ని తీసుకొని తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పేరుతో మండలానికి రెండు మూడు పాఠశాలను 1500 మంది విద్యార్థులతో నెలకొల్పాలని ఆ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించాలని, అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని సంవత్సరానికి 100 పాఠశాలలు నిర్మించుకుంటూ పోతే ప్రస్తుతం ఉన్న సాధారణ పాఠశాలలు ఏమి కావాలి అదే సమయంలో ఆ పాఠశాలకు ఉపాధ్యాయులను ఎలా రిక్రూట్ చేస్తారో చెప్పలేదు.

తండాలు మారుమూల ప్రాంతాల్లోని పాఠశాలలను మూసివేసే దిశగా ఆయన సిఫార్సులు ఉన్నాయి. దీనివల్ల పేద బడుగు బలహీన వర్గాలు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉంది. ఇంకొక ప్రధానమైన విషయం ఏమిటంటే ఉపాధ్యాయులపై తనకున్న అక్కస్సు రిపోర్టులో వెళ్ళగక్కారు ఉపాధ్యాయులకు వేతనాలు ఎక్కువగా ఉన్నాయని వీటిని హేతుబద్ధీకరించాలని ఆయన అనడం పూర్తిగా హాస్యాస్పదం వేతనాలు ఏ విధంగా నిర్ణయిస్తారు వేతన సంవత్సర ద్వారా శాస్త్రీయంగా అనేక కొలమానాలను పరిశీలించి, ద్రవ్యోల్బణం, వినియోగదారుల సూచి, మొదలగు అంశాల ద్వారా హేతుబద్ధంగా సిఫార్సు చేస్తారు.

ప్రభుత్వాల నిర్వాకం వల్ల ఇప్పటికీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటివరకు నాలుగు పిఆర్సీలు ఉద్యోగ ఉపాధ్యాయులు నష్టపోయారు ఇదంతా పక్కకు పెట్టి కేవలం ఉపాధ్యాయులనే వేతనాలు ఎక్కువగా ఉన్నాయని చూపించి సమాజం దృష్టిలో ఉపాధ్యాయులను పలుచన చేయడం తప్ప మరొకటి కాదు అని చెప్పి భావిస్తున్నాం.

ఇక ఉపాధ్యాయుల పదోన్నతుల విషయమై ఇప్పటికే ఒక ఎస్జీటీ ఉపాధ్యాయుడు స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్ పొందడానికి 20 30 సంవత్సరాలు వేచి చూడాల్సిన పరిస్థితి అయినప్పటికీ తన మొత్తం సర్వీసులో ఒక ప్రమోషన్ కూడా పొందకుండా పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయులు ఎందరో ఉమ్మడి సర్వీస్ రూల్స్ పరిష్కారం కాకపోవడం మూలాన పర్యవేక్షక పోస్టులన్నీ ఇన్చార్జిలమయం అయిపోయి పదోన్నతులు పొందలేని పరిస్థితి నెలకొని ఉన్నది. ఇవన్నీ పట్టించుకోకుండా ఏకపక్షంగా సిఫార్సులు చేయడం ఆకునూరి మురళి సంకుచిత స్వభావానికి నిదర్శనం కనిపిస్తున్నది.



ఆకునూరి మురళి సిఫార్సులను వ్యతిరేకిస్తూ కలిసిచ్చే సంఘాలను కలుపుకొని ఈ సిఫార్సులకు వ్యతిరేకంగా ఉద్యమం నిర్మించాల్సిన అవసరం ఉన్నదని టి పి టి ఎఫ్ కామారెడ్డి జిల్లా శాఖ భావిస్తుంది..

# ఆబా కార్డు నమోదుకు ప్రజలు సహకరించాలి

**-30 సంవత్సరాలు ప్రతి ఒక్కరూ ఆబా కార్డుకు అర్హులు**
**-ఐదు లక్షల ఇన్సూరెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలి**
**-ఏఎన్ఎం శారద**





**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) ఫిబ్రవరి. 27**

ఇందల్వాయి మండల కేంద్రంలోని తీర్మానపల్లి సబ్ సెంటర్ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నేషనల్ హెల్త్ అథారిటీ,ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (అబా) కార్డును 30 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్డు పొందడం ద్వారా ఐదు లక్షల వరకు హెల్త్ ఇన్సూరెన్స్ ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను సేకరించడం జరుగుతుందని ఏఎన్ఎం శారద తెలిపారు. అలాగే ప్రజల ఆరోగ్యం పట్ల ఇంటింటికి తిరుగుతూ ప్రస్తుతం వేసవి కాలం ఉన్నందున ప్రజలు మురికి నీరు నిల్వ ఉండకుండా దోమలు లాంటివి ఇంట్లో బయట వాకిట్లో శుభ్రతను పాటించాలని ఆశ వర్కర్ జ్యోతి అన్నారు ఫ్రైడే గ్రేడే సందర్భంగా ఆశ వర్కర్ ప్రతి ఇంటికి తిరిగి శుభ్రతను పాటించాలని అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శారద. సెకండ్ ఏఎన్ఎం భానుప్రియ ఆశ వర్కర్లు పాశం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




# పిప్రి గ్రామంలో వేసవి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## బోర్‌వెల్ ఏర్పాటు

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 27**

నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో పిప్రి గ్రామంలో వేసవికాలంలో తలెత్తే తాగునీటి కొరతను దృష్టిలో ఉంచుకొని గ్రామంలో కొత్త బోర్‌వెల్‌ను ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం ఎండాకాలం వచ్చేసరికి గ్రామ ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ అరిగెల జనార్ధన్ ఉప సర్పంచ్ పతాని జేమ్స్ గ్రామ సెక్రెటరీ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు కలిసి ముందస్తు చర్యగా బోర్ వేయించారు.

గ్రామంలో ముఖ్య ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈ బోర్ ద్వారా తాగునీటి సరఫరా మెరుగుపడుతుందని అధికారులు తెలిపారు. మహిళలు, వృద్ధులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామంలోనే నీరు అందుబాటులోకి రావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

స్థానిక నాయకులు మాట్లాడుతూ, వేసవికాలంలో నీటి కొరత లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో మరిన్ని నీటి వనరులను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.

గ్రామ ప్రజలు ఈ చర్యపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, తమ సమస్యను గుర్తించి పరిష్కారం చూపిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# పోచంపాడ్‌లో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ





**మెండోరా: ఫిబ్రవరి/ 27 (ప్రజా జ్యోతి):**

పోచంపాడ్ గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక ఆకాంక్షలకు అనుగుణంగా ఆలయ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా శ్రీ సంకోజి లక్ష్మీనారాయణ గారు, వారి కుమార్తె స్వరూప గారు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఆలయం నిర్మాణం పూర్తయిన అనంతరం గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యం పెరిగి భక్తులకు ఆరాధన కేంద్రంగా మారుతుందని గ్రామ పెద్దలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బత్తిని దేవరాజ్, కట్కం రాజేశ్వర్, బసవయ్య, చంద్రమౌళి, యాదగిరి గౌడ్, సంగీత్ గోపి గౌడ్, వెంకన్న తదితర ప్రముఖులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరై భక్తి భావంతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మీ సేవా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆర్మూర్ పిబ్రవరి 27 ప్రజాజ్యోతి**

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లామీసేవ యూనియన్ అసోసియేషన్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పడిన నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ను ఆర్మూర్ తహసీల్దార్ సత్యనారాయణ, చేతుల మీదిగా ప్రారంభం చేసారు. ఈ కార్యక్రమం లో ఆర్మూర్ లోని మీసేవ యజమానులు పాల్గొన్నారు,



# డిప్లమా ఇన్ ఎడ్యుకేషన్ రద్దు చేయాలి అనడం హాస్యాస్పదం

**బి.కమల్, డి.ఎడ్,డియస్సి అభ్యర్థుల సంఘం రాష్ట్ర కార్యదర్శి.**

కమ్మర్ పల్లి ఫిబ్రవరి 28,ప్రజా జ్యోతి.
రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ విద్య కమిషన్ సమర్పించిన ప్రతిపాదనలో డీ.ఎడ్(డిప్లమా ఇన్ ఎడ్యుకేషన్) కోర్స్ రద్దు చేయాలని సిఫార్సు చేయడం హాస్యాస్పదం అని డి.ఎడ్,డియస్సి అభ్యర్థుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బి. కమల్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ
తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన తెలంగాణ విద్యా విధానాలు 2026 లోని ప్రతిపాదన లో డి.ఎడ్ (డిప్లమా ఇన్ ఎడ్యుకేషన్ ) ను రద్దు చేసి పూర్వ ప్రాథమిక పాఠశాలలో బి. ఎడ్, పిజి ఉండాలనడం విద్యకమిషన్ సభ్యుల అవివేకము అని అన్నారు .సుప్రీం కోర్టు, (నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్) ఉత్తర్వుల ప్రకారం ప్రాథమిక స్థాయి ఫోస్టులకు కేవలం డి.ఎడ్ వారే అర్హులు అని, టెట్ పేపర్- 1 ఉన్నవారే డీఎస్సీ పరీక్షలు ఎస్జీటీ కి అర్హులు అని, విషయం తెలియక విద్యకమిషన్, డి.ఎడ్ రద్దు చేయలి అని సిపార్సు చేయడం దుర్మర్గమైన చర్య అని అన్నారు. గతంలో ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటి సి.యం వైయస్ రాజశేఖర్ రెడ్డి హయంలో ఉత్వర్యుల ప్రకారం డి.ఎడ్ వారికే ప్రాథమిక ఉపాధ్యాయ పోస్టు (ఎస్జిటి) అమలు చేసిందని గుర్తు చేశారు.జాతీయస్థాయిలో డి.ఎడ్ అన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తే అవగాహన రాహిత్యం తో మన రాష్ట్రంలో డీ.ఎడ్ ను రద్దు చేయాలని సిఫారసు చేయడం సిగ్గుచేటని అన్నారు. విద్యావ్యవస్థపై అవగాహన లేని సభ్యులతో కమిటీ వేసి సలహాలు తీసుకుంటే ఓ ప్రక్కన విద్యార్థుల జీవితాలు అదొగతి అవుతాయి.మరో ప్రక్కన ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. వెంటనే ప్రభుత్వ స్పందించి కమిటీ ఇచ్చిన డి.ఎడ్ రద్దు ప్రతిపాదనను రద్దు చేయాలన్నారు.



# "అరైవ్ అలైవ్" రెండో దశకు శుభారంభం






**డ్రైవర్లకు ఉచిత కంటి--వినికిడి పరీక్షలు... సీపీఆర్ శిక్షణ**

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 27 (ప్రజా జ్యోతి)**
రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా చేపట్టిన "అరైవ్ అలైవ్" రెండవ దశ కార్యక్రమం నిజామాబాద్ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ నగరంలో డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి మరియు వినికిడి పరీక్ష శిబిరాన్ని శుక్రవారం పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ప్రారంభించారు.
శిబిరంలో స్థానిక లయన్స్ ఐ హాస్పిటల్ యాజమాన్యం మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) వైద్యుల సహకారంతో భారీ వాహనాలు, ఆటోలు, అంబులెన్సుల డ్రైవర్లకు సమగ్ర కంటి, వినికిడి పరీక్షలు నిర్వహించారు. దూరదృష్టి లోపం, చూపు మందగించడం, కంటి ఒత్తిడి వంటి సమస్యలతో బాధపడుతున్న డ్రైవర్లను గుర్తించి వారికి ఉచితంగా కళ్లజోళ్లు, కంటి చుక్కలు, అవసరమైన మాత్రలు పంపిణీ చేశారు.
అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ విధానం ద్వారా ఎలా ప్రాణాలను కాపాడవచ్చో వైద్య నిపుణులు ప్రాక్టికల్ శిక్షణ అందించారు. డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ చట్టాలు, డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులపై అవగాహన కల్పించారు. అధిక వేగం, లేన్ క్రమశిక్షణ లోపం, అలసటతో వాహనం నడపడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు సంభవిస్తాయని వివరించారు. ప్రయాణికుల ప్రాణ భద్రత డ్రైవర్ల బాధ్యతేనని స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మాట్లాడుతూ, డ్రైవర్లలో చూపు సంబంధిత సమస్యలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణంగా మారుతున్నాయని తెలిపారు. ప్రతి డ్రైవర్ కాలానుగుణంగా కంటి పరీక్షలు



చేయించుకోవాలని సూచించారు. సరైన చూపు, ఆరోగ్యంపై శ్రద్ధ, ట్రాఫిక్ నియమాల కట్టుదిట్టమైన పాటన ద్వారానే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమం ద్వారా డ్రైవర్లలో అవగాహన పెరిగి, రోడ్డు ప్రమాదాల నివారణకు మేలుకలుగుతుందని అధికారులు తెలిపారు.
కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) బస్వారెడ్డి, అడిషనల్ డీసీపీ (ఏఆర్) రామ్ చంద్ర రావు, ఏసీపీలు ప్రకాశ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, రాజా శేఖర్, మస్తాన్ అలీ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఆర్ఐలు వినోద్, తిరుపతి, శ్రీనివాస్, ఐరాడ్ మేనేజర్ వర్షా నిహాంత్, ఐఎంఏ ప్రెసిడెంట్ డా. విశాల్, సెక్రటరీ హరీష్ స్వామి, లయన్స్ కంటి హాస్పిటల్ వైద్యులు డా. దీప్తి, అలేఖ్య, వైశాలి, డా. వినోద్ కుమార్ తదితరులు, డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేత.

రెంజల్, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి ):
రెంజల్ మండల కేంద్రంలో సోమవారం జరగబోయే కుస్తీ పోటీల అనుమతి కోసం సబ్ కలెక్టర్ వికాస్ మహాతో కు రేంజల్ గ్రామ పెద్దలు తిరుపతి బుజ్జి, రాకేష్ రెడ్డి,వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెంజల్ గ్రామంలో సోమవారం జరగబోయే కుస్తీ పోటీలకు అనుమతి కొరకై సబ్ కలెక్టర్ వికాస్ మహాతో కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రవి తదితరులు పాల్గొన్నారు.


# వెల్గటూర్ పి.హెచ్.సిని సందర్శించిన గ్లోబల్ అడల్ట్ టొబాకో సర్వే సెంట్రల్ టీం



**మెండోరా:ఫిబ్రవరి/ 27 (ప్రజా జ్యోతి)**
గ్లోబల్ అడల్ట్ టొబాకో సర్వే కార్యక్రమంలో భాగంగా సెంట్రల్ టీం మెండోరా మండలంలోని వెల్గటూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించారు. ఈ సందర్భంగా టొబాకో వినియోగంపై నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి వినూత్న ఆధ్వర్యంలో హెల్త్ సూపర్వైజర్ భీమన్న, వాణి, ఎమ్మెల్హెచ్పీ శారద, హెల్త్ అసిస్టెంట్ ప్రమీలతో పాటు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామ ప్రజల్లో పొగాకు వినియోగంపై అవగాహన కల్పిస్తూ ఇంటింటి సర్వే నిర్వహించారు.పొగాకు వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదాలపై ప్రజలకు వివరించారు. సర్వే ద్వారా సేకరించిన వివరాలు భవిష్యత్తులో ప్రజారోగ్య కార్యక్రమాల రూపకల్పనకు ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు.
ఈ సందర్భంగా సెంట్రల్ టీం సభ్యులు సర్వే నిర్వహణ విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# కోనాపూర్ పాఠశాలలో సైన్స్ మేళా





**కమ్మర్ పల్లి ఫిబ్రవరి 28,ప్రజా జ్యోతి.**
జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోనాపూర్ నందు ముందస్తు సైన్స్ మేళా ఏర్పాటు చేశారు. అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్,కుప్పం వారిచే పాఠశాలకు అందజేయబడిన సైన్స్ కిట్ పరికరాలతో తయారు చేసిన సైన్స్ ఉపకరణాలను విద్యార్థులు ప్రదర్శించారు. 6వ10 తరగతుల జీవశాస్త్రము, భౌతిక శాస్త్రము, రసాయన శాస్త్రము సబ్జెక్టుల్లో 100 ప్రయోగాలను విద్యార్థులు తయారు చేశారు. మానవవ ఆస్తిపంజరం నమూనా, పుర్రె నమునా, లేజర్ లైట్, ఆహారపు గొలుసు , వివిధ రకాల జంతువుల చిత్రాలు, బ్యాటరీ , కాంతి అనువర్తనాలు మొదలైనవి ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్, సైన్స్ ఉపాధ్యాయులు రామకృష్ణ,భాస్కర్, రాజా రాజేశ్వరి,తదితరులు పాల్గొన్నారు

# బషీరాబాద్ లో ఉచిత కంటి పరీక్షలు.

**కమ్మర్ పల్లి ఫిబ్రవరి 28,ప్రజా జ్యోతి**
కమ్మర్ పల్లి మండలం బషీరాబాద్ గ్రామం లో డ్రాక్టర్ శ్రీనివాస్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించరు. 95 మందికి పరీక్షలు చేయగా 17 మందికి కంటి ఆపరేషన్ అవసరం అని అన్నారు కార్యక్రమం లో సర్పంచ్ జమున మహేష్, ఉప సర్పంచ్ చిలివేరి భూమేశ్వర్, వార్డ్ సభ్యులు నెల్ల రమేష్, బందేలా రాజు,శ్రీనివాస్ వీడీసీ ప్రెసిడెంట్ శివానంద్,వారి బృందం.నాయకులు తిరుపతి, లక్మ మహేష్, నెల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..



# తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఘనంగా జిల్లా యువ పార్లమెంట్--2026

## "యువ కనెక్ట్ ఢ వికసిత్ భారత్"కు విద్యార్థుల ఉత్సాహభరిత స్పందన








**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 27 (ప్రజా జ్యోతి)**

యువతలో జాతీయ చైతన్యం, ప్రజాస్వామ్య విలువల పట్ల అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో తెలంగాణ విశ్వవిద్యాలయంలో "యువ కనెక్ట్ ఢ వికసిత్ భారత్ జిల్లా యువ పార్లమెంట్ -- 2026" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ సెల్ మరియు మేరా యువ భారత్, నిజామాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో కామర్స్ ఢ బిజినెస్ మేనేజ్మెంట్ భవనం సెమినార్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ప్రొఫెసర్ కె. అపర్ణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కళాశాల ఆర్ట్స్ ఢ సైన్స్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. రాంబాబు, మేరా యువ భారత్ జిల్లా యువ అధికారి మిస్ షైలీ బెల్లాల్, మీ సేవా నిజామాబాద్ తహసీల్దార్ లోక రమణ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమం వందేమాతరం గానం, దీపప్రజ్వలనతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా తహసీల్దార్ లోక రమణ రెడ్డి మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్ర అభివృద్ధి, సామాజిక విలువల పరిరక్షణలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఉపాధి కోసం ఎదురుచూడకుండా నైపుణ్యాలను అభ్యసించి స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని సూచించారు. మేరా యువ భారత్ జిల్లా యువ అధికారి మిస్ షైలీ బెల్లాల్ మాట్లాడుతూ యువత లక్ష్యసాధనకు క్రమశిక్షణ, అంకితభావం అవసరమని పేర్కొన్నారు. స్వామి వివేకానందుల "ఉత్తిష్ఠత జాగ్రత" సందేశాన్ని ఆచరణలో పెట్టాలని విద్యార్థులను ప్రేరేపించారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. రాంబాబు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి దేశ నిర్మాతలని పేర్కొన్నారు. విధాన రూపకల్పనలో యువత పాత్ర పెరుగుతోందని, బాధ్యతాయుత పౌరులుగా ఎదిగి సమాజ మార్పుకు దోహదపడాలని సూచించారు. ఈ సందర్భంగా "ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు: భారత ప్రజాస్వామ్యానికి పాఠాలు" అనే అంశంపై నిర్వహించిన వక్తృత్వ పోటీలో సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువలు, యువత బాధ్యతలపై విద్యార్థులు సార్థకమైన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. న్యాయనిర్ణేతలుగా రాజకీయ శాస్త్రం, ఆర్థిక శాస్త్రం, ఇంగ్లీష్, బిజినెస్ మేనేజ్మెంట్, తెలుగు విభాగాల అధ్యాపకులు వ్యవహరించారు. ఉత్తమంగా ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులను రాష్ట్ర స్థాయి యువ పార్లమెంట్ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎన్ఐసీ హైదరాబాద్ ప్రతినిధి అవైస్ ప్రత్యేక ప్రదర్శన ఇవ్వగా, ఎన్ఐసీ పుణేలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. అతిథుల సన్మానం, కృతజ్ఞతా ప్రసంగంతో కార్యక్రమం ముగిసింది. యువతలో జాతీయ అవగాహన, ప్రజాస్వామ్య చైతన్యం, వికసిత్ భారత్ ఏ2047 లక్ష్య సాధనపై చర్చలకు ఈ కార్యక్రమం వేదికగా నిలిచిందని ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ప్రొఫెసర్ కె. అపర్ణ తెలిపారు.

# ఒకటో తరగతి నుంచే త్రిభాషా విధానం సరికాదు

## ఉపాధ్యాయుల వేతనాలపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి డిటిఎఫ్ జిల్లా శాఖ

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 27 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ విద్యా విధానం--2026 పేరుతో ముఖ్యమంత్రికి సమర్పించిన నివేదికలో ఒకటో తరగతి నుంచే త్రిభాషా విధానం అమలు చేయాలనే ప్రతిపాదన విద్యార్థుల బాల్యంపై అదనపు భారం మోపే ప్రమాదం ఉందని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) జిల్లా శాఖ పేర్కొంది. శుక్రవారం జిల్లా అధ్యక్షుడు ఎం. బాలయ్య, ప్రధాన కార్యదర్శి కె. ఓమాజీ సంయుక్త ప్రకటనలో ఈ అభిప్రాయాన్ని వెల్లడించారు. తెలంగాణ విద్యావిధానం--2026 నివేదికలో కొన్ని అంశాలు స్వాగతించదగ్గవిగా ఉన్నప్పటికీ, మరికొన్ని అంశాలు పునఃసమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. పూర్వ ప్రాథమిక విద్యను ప్రాథమిక పాఠశాలలకు అనుసంధానం చేయడం ఆహ్వానించదగ్గ విషయమే అయినప్పటికీ, ఆ విద్య బోధనకు సుశిక్షితులైన ఉపాధ్యాయుల కొరత ఉందని తెలిపారు. ప్రత్యేక కళాశాలల ద్వారా శిక్షణ ఇచ్చి, కాంట్రాక్టు విధానం కాకుండా శాశ్వత నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయుల ప్రమోషన్లు సేవా కాలం, అనుభవం ఆధారంగా కాకుండా కేవలం ప్రతిభ ఆధారంగా ఇవ్వాలనే ప్రతిపాదన అనేక ప్రతికూలతలకు దారితీస్తుందని అభిప్రాయపడ్డారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ బోర్డుల విలీనంపై కూడా లోతైన చర్చ అవసరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల వేతనాలు అధికంగా ఉన్నాయని వ్యాఖ్యానించడం సరికాదని, పే కమిషన్ సిఫార్సుల ప్రకారం ఇతర ఉద్యోగులతో సమానంగా ఉపాధ్యాయుల వేతనాలు నిర్ణయించబడతాయని స్పష్టం చేశారు. "తెలంగాణ పబ్లిక్ స్కూల్" పేరుతో గ్రామీణ పాఠశాలలను విలీనం చేసి, విద్యార్థులను బస్సుల ద్వారా దూరప్రాంతాలకు తరలించడం సరైన విధానం కాదన్నారు. ప్రస్తుతం ఉన్న అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, సర్వీస్ రూల్స్ సమస్యలను పరిష్కరించాలని, పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యకు బడ్జెట్ కేటాయింపులు పెంపు, మధ్యాహ్న భోజన ధరల పెంపు మరియు సత్వర చెల్లింపులు, యూనివర్సిటీలకు స్వయంప్రతిపత్తి, ఖాళీల భర్తీ, నిధుల కేటాయింపు, కళాశాలల్లో విద్యార్థి ఎన్నికలు, ప్రైవేట్ రంగంలో ఫీజుల నియంత్రణ వంటి అంశాలు స్వాగతించదగ్గవని పేర్కొన్నారు. వీటి అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు రావాలని డిటిఎఫ్ జిల్లా నాయకులు కోరారు

# అక్రమ ఇసుక తవ్వకాలపై కఠిన చర్యలు

## జెసిబి, ట్రాక్టర్ స్వాధీనం కేసు నమోదు ఎస్సై రామకృష్ణ

నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 27 (ప్రజా జ్యోతి) సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామ పరిధిలో అక్రమంగా ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్న వారిపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. శుక్రవారం నమ్మదగిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించిన అధికారులు ఒక జెసిబి యంత్రం మరియు ఒక ట్రాక్టర్ను పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్సై జె. రామకృష్ణ తెలిపారు. తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, ప్రభుత్వ అనుమతులు లేకుండా వాగులు, నదులు మరియు ఇతర ప్రదేశాలలో ఇసుక తవ్వకాలు నిర్వహించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాలు పర్యావరణానికి హానికరమని, భూగర్భ జలాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయని వివరించారు. సిరికొండ మండల ప్రజలు అక్రమ ఇసుక రవాణా లేదా తవ్వకాల గురించి సమాచారం ఉన్నట్లయితే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జె రామకృష్ణ హెచ్చరించారు.




# శాస్త్రీయ దృక్పథమే సమాజ ప్రగతికి పునాది

## సత్యశోధక్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం






**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 27 (ప్రజా జ్యోతి)**

శాస్త్రీయ దృక్పథంతోనే సమాజ పురోగతి సాధ్యమని, ప్రశ్నించే మనసే ప్రగతికి తొలి మెట్టని సిరికొండ మండల విద్యాధికారి పి. రాములు పేర్కొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాలలో నిర్వహించిన 'శాస్త్రీయ విజ్ఞాన ప్రదర్శన--2026' కార్యక్రమాన్ని ఆయన, సత్యశోధక్ పాఠశాల ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ ఆర్. నర్సయ్యతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంఈఓ పి. రాములు మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, విశ్లేషణాత్మక ఆలోచన, సృజనాత్మకత పెంపొందించడం విద్యాసంస్థల ప్రధాన బాధ్యత అని అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ప్రపంచంలో సమస్యలను శాస్త్రీయంగా విశ్లేషించి, పరిష్కార మార్గాలను కనుగొనగల సామర్థ్యం యువతలో పెంపొందాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు వారి ప్రతిభ, సృజనాత్మకతకు నిదర్శనమని ప్రశంసించారు.

సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ అన్వేషణా స్ఫూర్తి విద్యార్థి జీవితానికి దిశానిర్దేశం చేస్తుందని, విజ్ఞాన శాస్త్రం వ్యక్తిగత వికాసానికి మాత్రమే కాకుండా సమాజ శ్రేయస్సుకు కూడా పునాది అని తెలిపారు.

ప్రదర్శనలో విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ ప్రాజెక్టులు, పునరుత్పాదక శక్తి నమూనాలు, వ్యవసాయ ఆధారిత సాధనాలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ఆవిష్కరణలు, జ్ఞాన ముగ్గులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. సృజనాత్మక ఆలోచనలకు ప్రతిబింబంగా నిలిచిన ఈ ప్రదర్శనకు తల్లిదండ్రులు, గ్రామస్తులు హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా క్విజ్, చిత్రలేఖనం, ఉపన్యాసం, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



